క్లుప్తంగా

ఘనంగా మొల్ల జయంతి



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాగరాణి

ఏలూరు(మెట్రో)/ఏలూరు (టూటౌన్): : మొల్ల రామాయణంతో కీర్తి గడించిన మహనీయురాలు ఆతుకూరి మొల్లమాంబ అని జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారి ఆర్.నాగరాణి పేర్కొన్నారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో మొల్లమాంబ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మొల్లమాంబ జయంతి నిర్వహిస్తున్నామన్నారు. మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రిగా పేరు గడించారన్నారు. మొల్ల రామాయణం ఇతర రామాయణాలతో పోలిస్తే చాలా సరళమైనదన్నారు. అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఏఆర్‌డీజీకే పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం నాయకులు సూచించారు. స్థానిక లక్ష్మీవారపు పేటలోని ఏఆర్‌డీజీకే పాఠశాల నుంచి 10వ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు బుధవారం అట్టలు, పెన్నులు, స్కేల్, ఎరైజర్, షార్ప్‌నర్లను పంపిణీ చేశారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఏఆర్‌డీజీకే పాఠశాలలో చదివిన అనేక మంది ఉన్నత స్థానాల్లో నిలిచారని, వారి స్ఫూర్తితో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల క్రీడా ప్రాంగణం బాగుచేయించి, తరగతి గదిలో బోర్డును ఆధునికీకరించి పెయింటింగ్ వేయించడంలో తన వంతు సేవలు అందించిన పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి గొంతిన రామకృష్ణను పాఠశాల ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి కె.జయకుమార్, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు పి.వెంకటేశ్వరరావు, మక్కా శ్రీను, తోట నాగయ్య, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో చాటపర్రు

- ఐదేళ్లలో రూ.కోట్ల నిధులతో మౌలిక వసతులు
- సీసీ రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, ఇంటింటికీ కుళాయి



చాటపర్రు-1 వార్డులో రూ.20 లక్షల జీజీఎంపీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామం అభివృద్ధి బాట పట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేసింది. ఇంటింటికీ కుళాయి, సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ, ఓవర్‌హెడ్ ట్యాంకులు, కొత్త పైప్‌లైన్‌తో పాటు పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసింది. గత ప్రభుత్వ హయాంలో సాక్షాత్తు చంద్రబాబు చాటపర్రు గ్రామాన్ని స్మార్ట్ విలేజ్‌గా అభివృద్ధి చేస్తానంటూ చేసిన ప్రకటన బుట్టదాఖలైంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.10 కోట్లు ఖర్చు చేశామని అధికారులు వెల్లడించారు.

పూర్తి చేసిన పనులు

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రూర్బన్ పథకం నిధులు రూ.1.28 కోట్లతో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు. రూ.2 కోట్ల ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో పాటు మరో రూ.1.50 కోట్లు పంచాయతీ నిధులు, రూ.20 లక్షల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్లు నిర్మించారు. సుమారు రూ.60 లక్షతో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో భారీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి, విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టింది. రూ.62.76 లక్షల జల జీవన్ మిషన్ పథకం నిధులతో కొత్త ప్రత్యేక పైప్ లైన్ వేశారు. ఇంటింటికీ తాగునీటి కుళాయిలు బిగించారు. మరో రూ.25 లక్షలతో సచివాలయ భవనం పనులు చేపట్టారు. రూ.40 లక్షలతో రైతు భరోసా కేంద్రం, పాలకేంద్రం నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. దీనికి తోడు రైతులు ధాన్యం భద్రపరుచుకునేందుకు రూ.55 లక్షలతో స్టోరేజ్ గోడౌన్ నిర్మించేందుకు పచ్చజెండా ఊపింది. రూ 42 లక్షలతో మూడు శ్మశానాల అభివృద్ధి, రూ.3 లక్షలతో కమ్యూనిటీ మరుగుదొడ్డి నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.



స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సుమారు రూ.60 లక్షలతో ఏర్పాటుచేసిన భారీ ట్రాన్స్‌ఫార్మర్



రూ.60 లక్షల రూర్బన్ పథకం నిధులతో చెరువు గట్టుపై నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని, పేదవర్గాల ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పాలన చేస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలోని పలు ప్రాంతాల్లో అపరిష్కృతంగా ఉన్న ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాని పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేదలకు గూడు కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. ఏలూరు నగరంలో కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల స్థల పట్టాలకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల తదితరులున్నారు.

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా గణపతిబాబు



ఎస్పీ మేరిప్రశాంతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న గణపతిబాబు

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా ఎ.గణపతిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన ఎస్పీ డీ.మేరిప్రశాంతిని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నాటుసారా, గంజాయి, మద్యం అక్రమ రవాణా విక్రయాలు జరగకుండా నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఆకట్టుకున్న హరికథా కాలక్షేపం



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక పేరయ్య కోనేరు ప్రాంగణంలో రామకోటి మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం విశ్వశాంతి సమాజం సభ్యులచే మౌన ధ్యానం, భక్తి గీతాలాపన, హరేరామ సంకీర్తనలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కైకలరుకు చెందిన భగవద్గీత ప్రవచకులు, హిందూ ధర్మ ప్రచారకులు ఘంటసాల బసవయ్య నరసింహావతారం అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. రాత్రి నగరానికి చెందిన టీవీ హరికథా కళాకారిణి సప్పా బారతి భాగవతారిణి సుందర కాండ అనే అంశంపై హరికథా కాలక్షేపం నిర్వహించారు. దివాకరుని శ్రీ వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి కాశీ విశ్వేశ్వర శర్మ విశేష పూజలు చేయగా, శ్రీ రామకోటి విశ్వశాంతి సమాజం అధ్యక్షుడు గాదంశెట్టి రమేష్ కుమార్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు (మెట్రో): కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జేసీ బి.లావణ్యవేణి పిలుపునిచ్చారు. కలెక్టరేట్ నుంచి బుధవారం పీఎం నరేంద్ర మోదీ పీఎం సూరజ్ జాతీయ పోర్టల్‌ను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి దేశవ్యాప్తంగా లబ్ధిదారులతో వర్చువల్ విధానంలో మాట్లాడి లబ్ధిదారులు పొందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా నుంచి అధికారులు, లబ్ధిదారులతో కలిసి జేసీ పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	33
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	31
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	44
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	16.00	34
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	--

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	14
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	27
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	13
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	29
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	26
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	17
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	--

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	64
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	--
వంకాయలు (తెలుపు)	36	ములక్కాడలు	05, 07, 10
బెండకాయలు	20	కంద	60
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	36
కాకర కాయలు	34-48	కీరా దోస	40
బీరకాయలు	28	ఫ్రెంచ్‌బీన్స్	80
కాలీఫ్లవర్	30	అల్లం	140
క్యాబేజీ	30	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	36-40	పాలకూర	10
దొండకాయలు	26	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	24-28	గోంగూర	08
గోరుచిక్కుడు	38	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	30

అభివృద్ధిని చూసి ఓటేయండి



మాదేపల్లిలో పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



శ్రీపర్రు వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రజలను కోరారు. బుధవారం ఏలూరు రూరల్ మండల మాదేపల్లి, శ్రీపర్రు జగనన్నకాలనీల్లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 30 లక్షల మంది పేదల సొంతింటి కల సాకారం చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కుమ్మక్కై ప్రజలకు అసత్యాలు చెప్పి జగన్‌ను ఓడించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఐతే జగన్ మంచి చేసినందున ప్రజలు గెలిపిస్తారనే నమ్మకంతో ఉన్నారని తెలిపారు. అనంతరం మల్కాపురంలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలు ప్రారంభించారు. మాదేపల్లి, శ్రీపర్రు జగనన్నకాలనీ సుమారు 2500 మంది లబ్ధిదారులకు స్థల రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు. రూ.20 కోట్లతో అభివృద్ధి చేసి కైకులూరు రోడ్డుపై నిర్మించిన వంతెన ప్రారంభించారు. కలకుర్రులో మండల పరిషత్ నిధులతో నిర్మించిన జంబో షెడ్డు ప్రారంభించారు. కార్యక్రమంలో వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ మండల సరస్వతి, సర్పంచ్‌లు పత్యాల సునీత, శ్రీరామ్‌ప్రభుదేవ్, బలే నాగప్రసాద్, సైదు భాగ్యలక్ష్మి, తేరా ఆనంద్, మండల కొండలరావు, బొల్లిముంత రామ్మోహనరావు, నరహరశెట్టి రాధాకృష్ణ, మోరు రామరాజు, ఊదరగొండి చంద్రమౌళి, సైదు వజ్రం, తూతూ నిరంజన్, గుర్రం సుబ్బారావు, తిరుపతిస్వామి పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో పనిచేయాలి



సమావేశం నిర్వహిస్తున్న డీఎల్‌ఎస్‌ఏ జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని ఎన్జీఓ సంఘాలన్నీ సేవా దృక్పథంతో పనిచేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ కోరారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా, భవన్‌లో బుధవారం వివిధ ఎన్జీఓ సంఘాల నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఫలాపేక్ష లేకుండా సామాజిక దృక్పథంతో పనిచేయడమే ఎన్జీఓల లక్ష్యమన్నారు. సామాజికంగా వెనుకబడిన ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. రిమోట్ ఏరియాలోని ప్రజలకు ఆరోగ్యం, విద్య మొదలైన విషయాలపైనా, బాల్య వివాహాల వల్ల కలిగే చెడు దృక్పథాలపైనా అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్జీఓలు ప్రజలకు జిల్లా న్యాయసేవాధికార సంస్థకు వారధిగా పనిచేయాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందించే ఉచిత సేవలపైన ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మునీశ్వర మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన ఉచిత న్యాయాన్ని అందించే ఉద్దేశంతో ఏర్పడినదే ఎల్ఏడీసీ వ్యవస్థ అని గుర్తుచేశారు. ప్రజలంతా ఉచిత న్యాయ సేవాలను అవసరమైన వారు పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంఘాల నాయకులు డోమ్నిక్, మేతర అజయ్ బాబు, పలువురు నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లాలో ఉపాధ్యాయులంతా విధులు సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ విధానాలను అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహాం సూచించారు. వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జీజేఏ స్టీవెన్, ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు కె.రవి ప్రకాష్‌లు ఉపాధ్యాయుల సమస్యలను బుధవారం డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. సిలబస్ పూర్తి చేసి, వర్క్ బుక్స్ రోజువారీ కరెక్షన్ చేయాలని, నూతన బోధనా పద్ధతుల ద్వారా పాఠ్యాంశాలపై విద్యార్థులకు ఆసక్తి కలిగేలా చేయాలని డీఈఓ ఉపాధ్యాయులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించరాదని, పరీక్ష పేపర్లను దిద్ది ఆన్‌లైన్‌లో మార్కులు నమోదు చేయాలని, విద్యార్థుల ప్రగతి పత్రాలు అందజేయాలని అన్నారు.

గ్రామ రూపురేఖలు మార్చిన ఘనత వైఎస్సార్‌సీపీదే

పెదవేగి : గ్రామ రూపు రేఖలు మార్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం అమ్మపాలెంలో బుధవారం పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గ్రామంలో మన బడి నాడు-నేడు ఫేజ్-2 కింద రూ 44.08 లక్షలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ 20 లక్షలతో నిర్మించిన సీసీ డ్రెయిన్లను, రూ.30.35 లక్షలతో చేపట్టే ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అమ్మపాలెం పంచాయతీ పరిధిలోని అంజలీపురంలో రూ 19.78 లక్షల వ్యయంతో చేపట్టే ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 20.28 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. అనంతరం అమ్మపాలెం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అమ్మపాలెం నుంచి భారీ మోటారు సైకిల్‌లతో ర్యాలీగా పెదకడిమి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. బీసీ ఏరియాలో రూ 5 లక్షలతో నిర్మించిన వంట షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అమ్మపాలెం సర్పంచ్ దేవరపల్లి యేసు మరియమ్మ, ఎంపీటీసీ యర్రా అనురాధ, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.